
# దూరం

వంశీకృష్ణ

మెల్లగా తలుపు తీసుకుని బయటకు వచ్చింది శ్యామల. బయట వాతావరణం అంతా చాలా ప్రశాంతంగా వుంది. దశమి నాటి చంద్రుడు హోయలు పోతూ, ఆకాశంలో వెన్నెలను కురిపిస్తున్నాడు. వెన్నెల చల్లదనంతోనూ, పాల మీగడ లాంటి తెల్లదనంతోనూ జగమంతా ఒక శ్వేత గులాబీలా మెరిసిపోతున్నది. అయినా, ఆ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే స్థితిలో లేదు శ్యామల.




బయటకు వచ్చీరావడంతోనే ఒక్కసారి చేతి వాచీ వంక చూసుకుంది. రాత్రి పన్నెడూ ఇరవై! మెల్లగా నడక సాగించింది. చేతిలో సూట్‌కేసు తన బరువు చూపించడం ఇంకా మొదలు పెట్టలేదు. వెనుతిరిగి ఆ యింటి వంక ఒక్కసారి చూడాలన్న కోరికను చంపుకోలేకపోయింది శ్యామల. వెను తిరిగి చూస్తూనే ఆమెను దుఃఖం వరదలా ముంచెత్తింది. "పోనీ మానేస్తేనో" అనుకుంది. ఒక ద్వైదీ భావ స్థితిలో తారట్లాడుతూనే ఆమె అడుగు ముందుకేసింది.

అర్ధరాత్రి వేళ ఒంటరిగా ఏదో ఆలోచించుకుంటూ, నడుస్తూ వస్తున్న ఆమెను ఆశ్చర్యంగా చూసి ఒక్కసారి ఒళ్లు విదుల్చుకుని, మళ్లీ మునగదీసుకుని పడుకుంది వీధి చివరి కుక్కపిల్ల. "బేరాలు ఇంకరావు" అనుకున్నాడో. ఏమో.. బడ్డీ కట్టేసి తాత ఎప్పుడో వెళ్లిపోయాడు. చివరి సినిమా హాలు దగ్గర నిల్చివున్న రిక్షాలు. సినిమా విడిచాక పరుచుకున్న నిశ్శబ్దానికి ఇంకా అలవాటు పడనట్లుగా అటూ, ఇటూ కదలాడుతున్నాయి. సగం చిరిగిన సినిమా పోస్టరు ఆమెకు వీడ్కోలు చెపుతున్నట్లుగా గాలికి అటూ, యిటూ, వూగులాడింది. చీర కొంగు భుజం చుట్టూ కప్పుకుని విడివడిగా, నడక సాగించింది శ్యామల. ఆవీధి దాటుతూ వుంటే ఆమె మనసంతా సన్నగా ఎవరో కోస్తున్నట్లుగా ఒక బాధ ఆవరించుకుంది. ఆ వీధిలో ఆమెకు ఇరవై ఏళ్ల అనుబంధం వుంది. అదంతా తెంచుకుని వెళుతున్నందుకు ఆమెకు ఒక్క క్షణంపాటు తనపై తనకు కోపం కలిగినా... తప్పని సరి నిర్ణయానికి ఆమె మళ్లీ అంతలోనే తనను తాను సంబాళించుకుంది.

అడుగులు ముందుకు పడుతున్న కొద్దీ. ఆమె మనసు జ్ఞాపకాల తెరలని చీల్చుకుంటూ... వెనక్కు.... వెనక్కు పరుగెత్త సాగింది. ఆమెకెందుకో ఒక్కసారిగా దుఃఖం ముంచుకొచ్చింది.

నిన్న సాయంత్రం అక్కొచ్చింది. ఇదివరకు ఎప్పుడు అక్కొచ్చినా... పండగొచ్చినంత సంబరంగా వుండేది. ఇప్పుడు అక్క వస్తున్నదంటేనే భయం... బెంగ కలుగుతాయి.

"కొత్త స్కూటరు తీసుకొస్తే గానీ మళ్ల ఇంట్లోకి రావద్దని బావగారు హుకుంనామా జారీచేశారట. కొత్త స్కూటరు లేకపోతే నా సంసారం ఏమయిపోనూ...? అని అక్క ఏడుపు. అదీ సంగతి. ఆ సంగతి వింటూనే శ్యామల మనసంతా తేళ్లూ, జెర్రులూ, పాకినట్లు అయింది. ఆమెకు తండ్రిని చూస్తే జాలేసింది.

ఏ కూతురు కయినా తండ్రిని చూస్తే, ప్రేమో, ఆప్యాయతో, అనురాగమో, కలగడం సహజం. కానీ శ్యామలకు మాత్రం తన తండ్రిని చూసినప్పుడల్లా జాలికలుగుతుంది. ఆయన అమాయకుడు. లోకంపోకడ ఎంత మాత్రమూ తెలియనివాడు. లౌక్యం అసలు లేనివాడు. అయితేనేం.. నలుగురు బిడ్డల తండ్రి. రెవిన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ కూడా.. నెలాఖర్లో డైలి పేపర అమ్ముకుని రోజులు గడిపేస్తూ వుంటాడు.

ఆయనకు తరతరాలుగా తాతలు, తండ్రులు, సంపాదించి పెట్టిన ఆస్తిపాస్తులు ఏవీ లేవు. చదువు చెప్పించి, ఉద్యోగం ఇప్పించి ప్రపంచం మీద వదిలిపెట్టారు. ఆయన ప్రపంచాన్ని పూర్తిగా అర్ధంచేసుకోలేక కేవలం కుటుంబానికే పరిమితమయిపోయాడు. నలుగురు పిల్లల్ని కంటికి రెప్పలా కాపాడటం.. వాళ్లు ఆనందపడితే తను ఆనంద పడటం.. వాళ్లు విచారిస్తే తను విచార పడటం చేశాడే తప్పిస్తే... వాళ్లకో ప్రత్యేకమయిన వ్యక్తిత్వం ఇవ్వాలని అనుకోలేక పోయాడు. ఫలితంగా ఆయనలో వున్న సాంప్రదాయ కత్వం.. ఆత్మన్యూనతా భావం.. అన్నీ వాళ్లకు వంశ పారంపర్యంగా వచ్చాయి. ఒక్క శ్యామలకు తప్ప. "శ్యామలే ఆ యింట్లో తప్ప పుట్టింది" అలా అని తను అనుకుం

టుంది. ఆ యింట్లో వాళ్లూ అంటారు.

శ్యామల పెద్దక్కకి వయసు పెరిగింది. ఇద్దరు పిల్లలు పుట్టారు. కాని బుద్ధిమాత్రం అణుమాత్రమయినా ఎదగలేదు. పెళ్లయి పదేళ్లు అయినా వారానికి మూడుసార్లు పుట్టింటికి వస్తుంది. తన సంసారం అంటే ఎంత మాత్రమూ లక్ష్యం లేదు. పైపెచ్చు "పుట్టింటి మీద నాకు హక్కు లేదా" అంటుంది. తన విషయం కనిపెట్టే ప్రతి చిన్న విషయానికి కన్వనియెంట్‌గామామగారిమీద కాలిపోతాడు వాళ్ల ఆయన. ఈ పదేళ్ల కాలంలో పెద్దల్లుడికి అడపా, తడపా ఇచ్చిన లాంఛనాలు, బహుమానాలు, అన్నీ లెక్కేసుకుంటే మరో పిల్ల పెళ్లి ఈజీగా చెయ్యొచ్చు అంటుంది శ్యామల. ఆ మాట వింటూనే "నాన్న అంతా నాకే దోచిపెడుతున్నాడని నీకు ఎందుకంత కుళ్ళు" అంటుంది పెద్దక్క.

పెద్దక్క అడుగుజాడల్లో కాకపోయినా.. అదే బాటలో నడుస్తుంది శ్యామల రెండో అక్క. ఎప్పుడూ పెద్ద అక్కతో పోటీనే.. పెద్దక్క కన్నా డాబూ, దర్పం, రెండూ ఎక్కువే చిన్నక్కకి. వాళ్లిద్దరూ కలసి తండ్రిని సగం పీల్చి పిప్పి చేశారు అంటుంది శ్యామల.

శ్యామల మూడో అక్క శ్యామల కంటే ముందుఇంటర్లో జాయినయి, శ్యామల డిగ్రీ అయిపోయినా ఇంకా ఇంటరే చదువుతున్నది చౌకబారు నవలలు చదివి, సినిమాలు చూసి, తనకై ఒక రంగుల కలల ప్రపంచాన్ని సృష్టించుకుని, రెక్కల గుర్రంపై ఏ రాజకుమారుడో ఎగిరి వస్తాడని ఎదురుచూస్తూ వుంటుంది ఆమె. జీవన వాస్తవాలని తెలియజెప్పే ఓపిక తండ్రికి కానీ తల్లికి కానీ లేదు. వినిపించుకునే సహనం మూడో అక్కకీ లేదు.


రోజు రోజుకే పెరిగిపోతున్న ధరలతో.. చాలీ చాలని జీతంతో ఇల్లు గడపటం గగన కుసుమం అవుతుంది ఏమధ్యతరగతి ఇల్లాలి కయినా శ్యామల తల్లి అందుకు ఎంత మాత్రమూ మినహాయింపుకాదు. తన శక్తి, యుక్తులు, వ్యూహ రచనా నైపుణ్యాలు, అన్నీ ఇల్లు గడపటంలోనే ఆమె ఉపయోగిస్తుంది. అయినా ఆ వ్యూహాలన్ని విఫలమయి ఆమె అప్పుడప్పుడు కళ్లనీళ్ల పర్యంతం కావడం కద్దు.

"స్కూటర్ కొత్తది తీసుకొని రాకపోతే.. ఇహ ఇంటికి రావద్దు అన్నాడా బావ"అడిగింది శ్యామల.

ఆ మాటకి శ్యామల పెద్దక్కకి. బోలెడు కోపం వచ్చింది. "నీకంటే, ఇరవై నాలుగు. ఇరవై అయిదేళ్లు వచ్చినా. ఒక మొగుడంటూ లేడు నీలాగా నాకూ లేడు అనుకున్నావా ఏంటి? ఇక్కడేవుండుఅంటావేమిటి?" అన్నది విసురుగా..

పెళ్లయి పదేళ్లు అయి, ఇద్దరు పిల్లలు పుట్టినా. ఇంకా అత్తా మామల్ని స్కూటర్లూ, పందిరి మంచాలు అడిగే వాడు నిజంగా మొగుడెలా అవుతాడు. అయితే యముడవుతాడు కానీ" అన్నది శ్యామల అంత విసురుగానూ.

వంటింట్లో కూరలు తరుక్కుంటూ అక్కాచెల్లెళ్ల సంవాదాన్ని ఆశ్చర్యంగా చూడసాగింది శ్యామల తల్లి.




"మా ఆయన అడగమన్నది నాన్నని అడుగుతున్నది నాన్నని. మధ్యలో నీ జోక్యం దేనికి? కోపంగా ప్రశ్నించింది పెద్దక్క.

"అసలు మీ ఆయన అడగమన్నాడా? లేక నువ్వే అడుగుతున్నావా?" అనుమానంగా అంది శ్యామల.

"నాకూ ఆ ఆయనకు తేడా ఏం వుంది?' 'అని, తండ్రి వైపు తిండి "నాన్నా మాట్లాడవేం? స్కూటరు లేందే మా ఆయన ఇంటికి రావద్దు అన్నారు" అంది.

"నీకిప్పుడు స్కూటరు కొనిస్తే రెండోది వచ్చి మారుతీ కావాలి అంటుంది. ఈ గొంతెమ్మ కోరికలన్నీ మేం ఎక్కడ తీర్చగలం." అంది శ్యామల.

"ఏంటీ? ఇవి గొంతెమ్మ కోర్కెలా.. స్కూటర్ ఇవాళ కనీస అవసరం"

"మరింకేం. మీ ఆయన్నే కొన మనకపోయావా?"

నీతో నాకు మాటలు అనవసరం అన్నట్లుగా అటువైపు తిరిగింది పెద్దక్క.

"తరువాత మాట్లాడుకోవచ్చు..కానీ.. ముందు అన్నాలకి లేవండి అంటూ అందర్ని ఆయాస్థానాల నుండి లేసింది శ్యామల తల్లి.

తన ఇంటి వాతావరణం చూస్తే మతి పోతుంది శ్యామలకు. ఒక ప్రణాళికా పద్ధతీ లేక రోజులు అలా నిరర్థకంగా గడిచి పోతుంటాయి. చూడటానికి చిన్నచిన్నవిగా కన్పించే వన్నీ సమస్యల పెనుభూతాలయి వెంటాడుతాయి. ఆరూ, ఇంటూ, మూడు వైశాల్యం వుండే మూడు ఇరుకుగదుల ఇంట్లో నుంచి బయటపడాలని ఆమెకు వుంటుంది. కానీ తాము పెట్టే అద్దెకు గొప్ప ఇల్లు రాదని తెలుసు. ఒక స్థాయికి వచ్చాక హృదయమే కాదు, నివాసమూ విశాలంగా వుండాలన్న విషయం ఆమెకు బాగా తెలుసు. అయినా ఏంచెయ్యలేని నిస్సహాయత్వం ఆమెది. ఇల్లే కాదు ఇంట్లో వాళ్ల మనస్తత్వాలు, ఆమెకు నచ్చవు. తండ్రి నిష్క్రియాపరత్వం, తల్లి అసహనం, పెద్దక్కా, చిన్నక్కల స్వార్థం.. మూడో అక్క ఊహ ప్రియత్వం.. ఏవీ ఆమెకు నచ్చవు.

"జ్ఞానం పుస్తకాలలో వుండదు. అనుభవాలలో వుంటుంది" అన్నమాట నిజమే అయితే, కాస్త తెలివయినవాడు ఇతరుల అనుభవాల నుంచి జ్ఞానాన్ని సంపాదించుకుంటాడు. అన్నది నిశ్చితాభిప్రాయం. అందుకు వేగంగా మారుతున్న సమాజాన్ని నిశితంగా పరిశీలించే ఓపికా, ఉత్సాహం.. ఆసక్తీ వుండాలన్నది ఆమెకు తెలియకపోలేదు. అందుకే మానసికంగా వాళ్లకీ.. తనకీ మధ్య ఒక గొప్ప గల్ఫ్ ఏర్పడిది. ఈదరి దాటి శ్యామల అటు వెళ్లలేదు. ఆదరి దాటి ఈవలకి వచ్చే శక్తీ, సామర్థ్యం వాళ్లకు లేవు. అందుకే తనకైతాను, ఒక మానసిక ప్రపంచాన్ని సృష్టించుకుని అందులోనే నిరంతరం గడుపుతూ వుంటుంది.

మూడో అక్క సృష్టించుకుని అందులోనే నిరంతరం గడుపుతూ వుంటుంది. మూడో అక్క సృష్టించుకున్న ఊహా ప్రపంచానికీ, తను సృష్టించుకున్నమానసిక ప్రపంచానికే మధ్య అనుసంధానం ఏదో ఆమెకు ఇంకా తెలీదు. కానీ, మూడో అక్క నిత్యం నవ్వుతూ, త్రుళ్లుతూ, వుండటానికి, తను మరీ సంఘర్షణ అనుభవించడానికి. కారణం అదే అనుకుం టుంది. అయితే, ఈ విశ్లేషణ ఆమెకు సరిగ్గా తెలీదు. తనలో తానే విహరించే శ్యామల స్వభావం బయటి ప్రపంచానికి, పొగరు బోతు తనంగానూ, గర్వంగానూ, కన్పిస్తే, మూడో అక్క ప్రవర్తన బాధ్యతల లేమిగానూ, కన్పిస్తుంది. ఆ రకంగా సమాజంతో ఇద్దరూ యుద్ధం చేస్తూనే వున్నారు.

"అన్నానికి లేవ్వే" అంటే ఇంకా అలాగే కూర్చున్నావేం?" అన్ని తల్లి పిలుపుతో ఇహంలోకి వచ్చింది శ్యామల.

తల్లి వంక క్షణంపాటు నిర్లిప్తంగా చూసి.. "పద" అంది. భోజనాల దగ్గరకూడా పెద్దక్క ఇంకా కోపంగానే వుంది. కోపంలో పెద్దక్క ఎంతో బావుంటుంది శ్యామలకు. కానీ ఇప్పుడు కోపం తెచ్చుకున్న సందర్భం బావో లేదు. కనుక.. పెద్దక్క బావోలేదు ఆమెకు.

భోజనంచేసి మంచం మీద వాలిందన్న మాటేగానీ ఆమెకు ఎంతకూ నిద్రరాలేదు. తుదీ మొదలూ లేని ఆలోచనలు ఏవేవో ఆమెని అరడిపెడుతున్నాయి. ఆమెకు ఎందుకో హఠాత్తుగా 'రాజు' గుర్తుకొచ్చాడు.

అవును రాజు..! "వాటే డీసెంట్ మాన్ హి ఈజ్" అనుకుంది. జీవితం పట్ల గొప్ప అవగాహన, కాలిక్యులేటెడీ అభిప్రాయాలు వున్న రాజుతో ఆమెకు డిగ్రీ చివరి సంవ త్సరంలో పరిచయం అయింది. కాలేజీ స్థాయిలో జరిగిన ఒక వక్తృత్వ పోటీలో ఆమెకు రాజుతో పరిచయం ఏర్పడింది. మొదటిసారి వ్యక్తిగా అతడు ఏం అర్థంకాకపోయినా, స్నేహం పెరిగిన కొద్దీ, అతడి వ్యక్తిత్వం, విశ్లేషణా చాతుర్యం.. ఆమెను బాగా ఆకట్టు కున్నాయి. అప్పటిదాకా ఆకృతి లేకుండా గుండెల్లో ఏమూలో కునకునలాడుతున్న భావాని ఒక రూపు ఏర్పడింది, పరీక్షలన్నీ అయిపోయాక, పొగడపూల చెట్టుకింద జరిగిన సమావేశం తర్వాతనే!

నిద్ర పట్టక అటూ, యిటూ, పొర్లుతున్న శ్యామలకు.. ఆ సన్నివేశాన్ని ఎంతో ఇష్టంగా గుర్తు చేసుకుంది. ఆకుల సందుల్లో నుండి జల్లెడ పట్టినట్లుగా పొడలు, పొడలుగా పడుతున్న సాయంకాలపు నీరెండలో ఏపుగా పెరిగిన గడ్డి పూలను కొనగోటితో తుంచుతూ తలవంచుకుని వున్నాడు రాజు. చెప్పా లనుకున్న భావం ఏదో గుండెదాటి, గొంతు దాటి, రాని స్థితి నుండి అతడు బయటకు రాలేకపోతున్నాడు. అతడు ఏం చెపుదల్చు కున్నాడో... చూచాయగా గ్రహించిన శ్యామల పెదాలపైన చిరునవ్వు అల్లరిగా కదు దుతుండగా అది కనిపించనీయకుండా.. అతడి వంకే చూడసాగింది.

శ్యామల అతడికి కొత్తకాదు. సంవత్సర కాలంగా పరిచయం వున్నదే! అయినా అతి ముఖ్యమయినది అడగబోయే సమయాణి.. సంకోచం.. అడ్డుపడుతుండగా అతడు అవస్త పడుతున్నాడు.


"రాజూ! చెప్పు. ఏదో మాట్లాడాలి అన్నావు కదా!" అన్నది శ్యామల.

"మనిద్దరికీ ఎలా కుదురుతుంది రాజు!" అన్నది శ్యామల.

"ఏం? ఎందుకని కుదరదు? అన్నాడు రాజు.

"మనం ఎంత కాదు అనుకున్నా... పో ఎంతగా అభ్యుదయాన్ని సాధించాం అను కున్నా.. మనల్ని చాలా వరకు సంప్రదాయాలు, ఆచారాలు, కులాలు, మతాలు, ఇవే నడి పిస్తున్నాయి రాజు! ఇప్పుడున్న పరిస్థితుల్లో నీకోరికను.. వ్యక్తిగతంగా నేను అవునన్నా.. కాదన్నా దాని ఫలితం నా ఒక్కదాని మీదే వుండదు. ఎందుకంటే ఒక్క నేనే ఎన్నో ముక్కలు కనుక. నా జీవితం ఒక కూతురుగా ఒక చెల్లెలిగా ఒక స్త్రీగా వివిధ రకాల అంశాలతో ప్రభావిత మవుతూ వుంటుంది కనుక" అన్నది శ్యామల.

"అంటే నువ్వు అనేది" అన్నాడు రాజు.




"ఏం లేదు... ఏంలేదు" కంగారుగా అన్నాడు అతను. "ఏంలేని దానికి ఇక్కడ ఎందుకు మరి! నే వెళుతున్నా" వెళ్లటానికి ఉద్యుక్తురాలు. అవుతూ లేచింది శ్యామల.

"శ్యామలా ప్లీజ్ ఒక్క నిమిషం కూర్చో" అర్థించాడు రాజు.

శ్యామల నవ్వుకుంటూ కూర్చుంది.

"శ్యామా! నువుంటే నాకు ఎంత ఇష్టమో.. నీకు తెలిపిందే! ఆ యిష్టానికి శాశ్వతత్వం కల్పించాలన్నది నాకోరిక" అన్నాడు ఎలాడోరా గొంతు పెగుల్చుకుని.

ఊహించినదే అయినా. అతని నోటి వెంట వినే సరికి ఆమె ఒక్క క్షనం పాటు ఏం మాట్లాడ లేక పోయింది. నిజానికి అతనంటే ఆమెకు వ్యతిరేకత ఏం లేదు. కానీ ఇరువురి మధ్యా నెత్తుటి గోడ ఏదో అడ్డువున్న ఫీలింగ్.

"అవును రాజూ! మనిద్దరి మధ్యా నిలువెత్తునా ప్రశ్నార్థకమయి నిలిచిన "కులం' ' గోడ వుంది కదా" అంది శ్యామల.

ఆ మాటకు రాజు గలగలా నవ్వాడు. "మరీ పద్దెనిమిదో... పందొమ్మిదో శతాబ్దాలలో వున్నట్లు మాట్లాడక. ఇది ఇరవయ్యో శతాబ్దపు చివరి దశాబ్దం ఇంకా పాత చాందన భావాలను పట్టుకుని "కులం" అంటావేమిటి? అన్నాడు.

"ఇరవయ్యో శతాబ్దపు చివరి దశాబ్దంలో వున్నా మనం ఎంత అనాగరికంగా వున్నామో తెలియనట్లు మాట్లాడకు రాజు!".

"గ్లోబలైజేషనూ! వెస్టర్న్ కల్చరూ! అన్ని రంగాలలో ప్రవేశించి మానవుడి జీవితాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్న వేళ. మరీ పాత కాలపు భారతీయ స్త్రీలా మాట్లాడకు శ్యామలా! నా మీద నీకు ఇష్టం లేకపోతే అది

వేరే సంగతి. ఆ విషయాన్ని డైరెక్టగా చెప్పేయి. కానీ కుంటి సాకులు మాత్రం చెప్పొద్దు." అన్నాడు రాజు సీరియస్‌గా.

ఆ మాటలకు రవ్వంత బాధపడింది శ్యామల. "గ్లోబలైజేషనూ వెస్టన్ కల్చరూ లాంటి పెద్ద పెద్ద మాటలెందుకు రాజూ! మన భౌతిక జీవితాల్లో వెస్టన్ కల్చర్ ఎంతగా ప్రవేశించినా.. మన మానసిక మూలాలు మాత్రం ఇంకా సంప్రదాయంలోనే వున్నాయి. అవి మంచివా చెడ్డవా.. అన్నది వేరే ప్రశ్న. మానసిక ప్రపంచంలో వున్న మన జీవితాలకీ... భౌతిక ప్రపంచంలోని మన జీవితాలకీ ఎక్కడయినీ సంధి కుదురుతుందా చెప్పు" అన్నది.

"చాలా గొప్ప లెక్చర్ ఇచ్చావు కానీ శ్యామలా! ఒక్క విషయం ఆలోచించు. మానవ జీవితం చాలా చిన్నది. ఆనందంగా వుండటం... పది మందికీ ఆనందాన్ని పంచడం... ఇదే నా పాలసీ! నీకు నువ్వు ఆనందంగా వుండాలని కోరుకోటం ఎప్పుడూ తప్పుకాదు. ఒక్కనేనే ఎన్నో ముక్కలు అన్నావు కదా! ఏ ఒక్కరూ ఎవరి కోసమూ బతకరు. ఇంతెందుకు మీ పెద్దక్క... చిన్నక్కా... మూడో అక్కా... వీళ్లందరూ నీలాగా.. నీ కుటుంబం గురించి ఆలోచిస్తున్నారా? సమాజం గురించి ఆలోచిస్తున్నారా? వాళ్ల ఆనందాలు ఏల్లు వెతుక్కోవడం లేదా ? నువ్వూ ఆనందంగా వుండాలని కోరుకోవడంలో తప్పు ఏముంది?" అన్నాడు రాజు.

"కానీ సమాజం..."

"ఆ సమాజం గురించి అలా పక్కనుంచు శ్యామలా! కాకిగూడు లాంటిది మన సొసైటీ! మనిషికీ మధ్య కులాలులేని, మతాలులేని, ఆర్థిక వ్యత్యాసాల విరోధాలు లేని కొత్త సమాజం. కొత్త వ్యవస్థ కావాలని కోరుకునే వాళ్లు ఎవరైనా.. ఎప్పుడూ కాకిగూళ్ళ లోంచే కొత్త కోయిలలై ఎగరాలి" అన్నాడు రాజు.

శ్యామల పదినిమిషాలు పాటు ఏం మాట్లాడలేదు. ఆ తరువాత "అయినా ఇదంతా ఇప్పుడెందుకు రాజూ! ముందు మనం మన కాళ్ల మీద నిలబడాలి కదా!" అన్నది.

"ఆ మాట నేనూ కాదనను. కానీ.. నీ అంగీకారం ముందుగానే తెలిస్తే నేను ఏ కాశ్మీరో.. ఊటీనో... వెళ్లొచ్చు కదా!" అన్నాడు రాజు.

ఒక్క క్షణం పాటు శ్యామలకురాజు అన్నది అర్థం కాలేదు. అర్థం ఆయ్యాక ఆమె నవ్వుల పువ్వై విచ్చుకుంది.

గడియారం తన ఉనికిని తెలియజేస్తూ గంటలు కొట్టేసరికి ఆమె ఆలోచనల్లో నుండి బయటకు వచ్చింది. అందరూ నిశ్శబ్దంగా నిదురిస్తోన్న వేళ ఆమె ఒక్కతే మౌనంగా చీకటిని చూస్తూ పడుకుంది. ఆమె ఆలోచనలు మళ్లీ పెద్దక్క మీదకు మళ్లాయి.

అవును అదెప్పుడూ అదికావాలి.. 'ఇది కావాలి... అంటూ వస్తుందే తప్ప ఏనాడయినా.. తండ్రి కష్టం గురించి ఆలోచించిందా? రెండో అక్కా అంతే తన డబ్బూ, డాబూ దర్పం.. ఇవి తప్పితే మరేదీ పట్టించుకోదు. తలచి చూస్తే ఏ మనిషి అయినా అంతేనేమో!

ఆలోచనలతో ఎప్పటికో కానీ ఆమెకు ఆ రాత్రి నిద్ర పట్టలేదు.

"అమ్మా రిక్షాకావాలా?"


## రచయితలు, కవులు
## తమ రచనలు పంపేటప్పుడు
## పాస్‌పోర్టు సైజ్ ఫోటో
## జతచేయవలసిందిగా మనవి

- ఎడిటర్


ఆ మాటలకు ఆలోచిస్తూ నడుస్తున్నదల్లా వాటికి బ్రేక్ వేసింది శ్యామల. రివ్వు మంటూ చలిగాలి తరగవచ్చి ఆమెను మాటే సరికి కొంగు భుజం చుట్టూ కప్పుకుని "వద్దు" అని చెప్పి నడక సాగించింది శ్యామల. ఇంకో రెండు ఫర్లాంగులు దూరం నడిస్తే కానీ స్టేషన్ రాదు. ఆలోచనలు మళ్లీ ఆమెను చుట్టుముట్టాయి.

తొందర్లోనే రాజు ఓ ఉద్యోగం సంపాదించగలిగేడు. ఆ తర్వాత నుండే మొదలు.. తనతో వచ్చేయ్యమని ఇప్పటి దాకా తనే తాత్సారం చేస్తూ వచ్చింది. తను చేస్తున్నది సం అయిన పనే అని మనమేం చెపుతున్నా.. ఏమూలో ఒక చిన్న ఫీలింగ్ అది తప్పుచేస్తున్న భావనా.. మరింకేదన్నానా?

ఫోనీఇంట్లో అందరికీ చెప్పిఒప్పించుదాం అనుకుంటే అది జరిగే పనికాదు అని తెలుసు నిష్క్రియా పరుడైన తండ్రి స్వార్థపరులైన అక్కలు, పెళ్లి కావలసిన చెల్లెలు అందరూ తన మీద ధ్వజం ఎత్తుతారు. వంశ ప్రతిష్టనీ గౌరవాన్ని మంటగలిపానని ఆత్మహత్యా ప్రయత్నం చేసినా చెయ్యొచ్చు. మరి దారి... ఎవరికి నచ్చిన రీతిలో .... వాళ్లు జీవించే హక్కు వుందని అంటారు కానీ.... నిజంగా భారత సమాజంలో మనిషికి ఆ హక్కు వుందా?

రాజును వదులుకోలేదు. రాజుకోసం కుటుంబాన్నీ.... సమాజాన్నీ వదులుకోలేదు. ఈ ద్వైదీ భావంతోనే చాలా రోజులు గడిపింది. ఇప్పుడు తెగించి తీసుకున్న నిర్ణయం సత్ఫలితాలను ఇస్తుందా?

ఆలోచనలతోనే ఆమె స్టేషన్‌కి చేరుకుంది. అర్ధరాత్రి ఒంటిగంట వేళ .... పట్టపగాల్లా వుంది స్టేషనంతా! సూట్‌కేసును మరో చేతిలోకి మార్చుకుంటూ... లేటు బోర్డు వంక చూసింది. గౌతమి అర్ధగంట లేటుంది. మెల్లగా స్టేషన్ చివరిదాకా వచ్చి ఒక సిమెంట్ చప్టామీద కూర్చుంది. రాజు ఈ పాటికి వచ్చి వుండాలి. ఇంకా రాలేదు ఎందుకనా? అనుకుని అతని కోసం ఎదురు చూడసాగింది.

ఆమె అలా వుండగానే, డౌన్ గౌతమీ వచ్చి జనం దిగారు. వాళ్లను చూస్తూ కూర్చుంది. రైలు వచ్చినపుడు కళకళలాడుతూ నవ్వుతూ, తుళ్లిపడుతూ .... వుండే ప్లాట్‌ఫాం యవ్వనంలో వున్న కన్నెపిల్ల లాంటిదట. రైలు వెళ్లాక మాత్రం ... ఆత్మలేని శరీరం లాగా.... ప్లాట్‌ఫారం వుంటుందట. ఆ మాట లు గుర్తుకొచ్చి మౌనంగా నవ్వుకుంది శ్యామల.

ఒంటిగంటా ఇరవై నిమిషాలు అయింది. రాజు ఇంకా రాలేదు. శ్యామలకి కొంచెం అనుమానం. కొంచెంగా కంగారు. కలిగాయి. చప్టామీదే సూట్‌కేసు పెట్టి ప్లాట్‌ఫారం ముందుకొచ్చి రాజుకోసం చూడసాగింది.

మరో పదినిమిషాలు గడిచినా... రాజు వస్తున్న జాడ కన్పించలేదు. కానీ గౌతమీ ఎక్స్‌ప్రెస్ వస్తున్నట్లు ప్రకటన వెలువడింది.

28 పేజీలో చూడండి.

'ఎప్పుడిస్తవ్?'

'కారెటెప్పుడొస్తె గప్పుడు'

'పదేను యియ్యాలె... పంద్రా'

'పది .. దస్!' బేరమాడాడు.

'కానీవయ్యా! శాస్త్రి తొందర చేశాడు.

'సరే నిలబడు!అని చేతిలో పలకపెట్టి, పలకమీద రాసి, గుండెలకు అదిమి పట్టుకొమ్మని .. ఫోటో తీశాడు.

జీబు వెళ్లిపోయింది.......

రెండ్రోజులు తరువాత కార్డు తీసుకుని ఈలవేసుకుండూ బయల్దేరాడు ... డీలర్ దగ్గరకు. వెంట పడ్డాడు ఫోటోగ్రాఫర్.

'సేట్ సాబ్! ఇగో కారటు. ఎంతిస్తవొ డిమాండ్ చేస్తున్నట్టు అడిగాడు అప్పారావు.

'ఏమ్‌రోయ్! బంగారమయినట్టో, వెండయినట్లో అడుగుతున్నావ్ ... కనీసం పట్టా కాయితం కూడా కాదాయె!'

'పచ్చ కారటు సేటూ! బియ్యమిస్త్రరు, గోధుమలిస్త్రరు, పందారిస్త్రరు; సీరలిస్త్రరు, దోతులిస్త్రరు' కార్డంటే కల్పవృక్షమన్నట్టుగా చెప్పుకుపోతున్నాడు అప్పారావు.

' పైసల్లేన్ది గయన్నొస్త్రయా? ప్రశ్నించాడు సేటు.

'అందుకేగా నీ కాడికొచ్చింది. ఎంతిస్త్రవో చెప్పు!'

'ఎంతకిస్త్రవో చెప్పు!'

తనకు డెబ్బై యిస్త్రవా?అంతే అడుగు దామకుంటే సేటు గీసి గీసి బేరమాడతాడు.

'వంద .. సౌ రూపయే!'

'ఇరువై ... బీస్!'

'ఎనుబై యిస్త్రవా?'

సేటు మౌనం వహించాడు. తనని కాదన్నట్టుగా ఎటో చూస్తున్నాడు.

'నీ కాడ కుదర్దలే! కార్డు తీసుకుడు బింకంగా.

'అప్పారావ్, జల్ది పంపిచ్చు నన్ను. అవ్‌తల నాకు పన్లేదనుకున్నావా ఏంది.... నీ సుట్టు తిరుగుకుంట వుండెటందుక్కు' తొందరపెట్టాడు ఫోటోగ్రాఫర్.

'ఇంత కంటె ఎక్కువెవ్వడన్నిస్తె కారటు తీస్కపో!' అంటూ ఇరవై రూపాయలు చేతిలో పెట్టాడు సేటు. బయటకు రాగానే ఫోటోగ్రాఫర్‌కు పది రూపాయలిచ్చాడు.

'కారటు రాసిన గుమాస్తా కియ్యొద్దా?' ఫోటోగ్రాఫర్ గుర్తు చేశాడు.

'ఎంత?'

ఆ పదీ లాక్కుని ... 'సరిపెట్టుకుంటడులే!' అంటూ నిష్క్రమించాడు ఫోటోగ్రాఫర్.

* * * *

చలికాలం వెళ్ళిపోయింది............

అప్పారావు కోర్కె తీర్చకుండానే!

చలికాలం వెళ్ళిపోయింది ............

అప్పారావు లేకుండానే!

23 పేజీ తరువాయి.

రాజు ఇంకా రాలేదు. ఆమె హృదయం అనుభూతించడం.... మెదడు ఆలోచించడం మానేసినాయి. ఆమెలో కంగారు ఎక్కువ అయింది.

దూరంగా ఒక వెలుగు చుక్క కన్పించింది. అది క్రమంగా పెద్దదయి ...... పెరిగింది "గౌతమి" గా గుర్తించింది దాన్ని ట్రైను మెల్లగా వచ్చి స్టేషన్‌లో ఆగింది.

శ్యామలకి ఏం చెయ్యాలో పాలుపోలేదు. ట్రైన్ ఆగీ...ఆగడంతోనే కట్టతెంచుకున్న జన ప్రవాహం ముందుకు దూకింది. రెండే నిమిషాలు ఆగుతుందేమో సీట్లకోసం ఎక్కటం కోసం....'జనయుద్ధం' మొదలు అయింది.

శ్యామల నిర్నిమేషంగా ట్రైన్ వంక చూడసాగింది. ఆమెకు ఎందుకో ఒక్కసారిగా దుఃఖం ముంచుకొచ్చింది. తనకూ...ఆట్రైనుకూ....ఏదో పోలిక వున్నట్టు. తను ట్రైను లాంటిదా? అలా అయితే.... ఏస్టేషన్ని తన సొంతం అనుకోలేదు. అలా నిరంతరం ప్రయాణిస్తూ వుండాల్సిందే. ఒక అనుభవం నుండి మరొక అనుభవానికి... పోనీ స్టేషన్ లాంటిదా? అలా అయితే.... ఏ ట్రైనూ తనలో శాశ్వతంగా ఆగదు. ఏ అనుభవమూ జీవితం చివరి వరకూ మిగలదు.

ట్రైను వెళ్లిపోయింది. నిశ్శబ్దం మెల్లగా స్టేషన్ని తన కౌగిట్లోకి తీసుకుంది. మళ్లీ తెల్లవారు జామున చార్మినార్ వచ్చిందాకా ప్లాట్ పారాలకి విశ్రాంతే.....ఆ నిశ్శబ్దం మరో కొత్త రూపును సంతరించుకో సాగింది.

అప్పుడెప్పుడో తన పుట్టిన రోజుకి "రాజు' ' ఇచ్చిన గ్రీటింగ్ కార్డులోని కొటేషన్ ఒకటి ఆమెకు గుర్తుకొచ్చింది.

"When Darkness slowly creeps in
And the streets stands deserted
When the town is fast asleep
And Loneliness stirs awake
You can hear me sigh"

ఉప్పెనలా ముంచుకొచ్చిన దుఃఖం ఆమెను విచలితురాల్ని చేయగా ఆ రెండో నంబరు ప్లాట్‌ఫారం మీద శ్యామల అలా నిలబడి పోయింది.

